క్లుప్తంగా

నూరు శాతం ఉత్తీర్ణతపై దృష్టి సారించాలి



విద్యార్థినులతో మాట్లాడుతున్న ప్రమోద

కొనకనమిట్ల: పదో తరగతి పరీక్షల్లో కేజీబీవీ విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని జీసీడీఓ ప్రమోద సూచించారు. మంగళవారం స్థానిక కేజీబీవీని మంగళవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠ్యాంశాల బోధన, మౌలిక వసతులపై విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేఖ పాల్గొన్నారు.

జనన ధ్రువీకరణ పత్రం తప్పనిసరి

ముండ్లమూరు: కేంద్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం ఇకపై జనన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా పొందాలని వైద్యాధికారి జాస్మిన్ మంగళవారం తెలిపారు. గతేడాది అక్టోబర్ ఒకటో తేదీ నుంచి జన్మించిన ప్రతి ఒక్కరూ జన్మించిన ప్రదేశం నుంచే జనన ధ్రువీకరణ పత్రం పొందాల్సి ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం జనన, మరణాల నమోదు కోసం గతేడాది అక్టోబర్ నుంచి కొత్త చట్టం తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. విద్యా సంస్థలు, ఆధార్, పాస్‌పోర్టు, డ్రైవింగ్ లైసెన్స్, ఓటరు జారీ, వివాహ నమోదుకు జనన ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా కావాల్సి ఉంటుందని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసినట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు, ఇతర ప్రయోజనాలు పొందాలన్నా జన్మించిన ప్రాంతం నుంచి తీసుకున్న జనన ధ్రువీకరణ పత్రం అవసరమన్నారు.

ఆంజనేయస్వామికి అభిషేకాలు



స్వామివారికి అభిషేకం చేస్తున్న భక్తులు

మార్కాపురం టౌన్: పట్టణంలోని జవహర్‌నగర్ కాలనీలో వెలసిన శ్రీదేవీ, భూదేవీ సమేత అమలక లక్ష్మీనారాయణస్వామి దేవస్థానంలో మంగళవారం ఆంజనేయ స్వామి వారికి అభిషేకాలు, తమలపాకులతో అర్చన నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ డి.కృష్ణారెడ్డి, కార్యదర్శి పి.చెంచయ్య, కార్యవర్గ సభ్యులు, మహిళా కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ప్రజాస్వామ్యంలో ఓటే ఆయుధం



ర్యాలీలో పాల్గొన్న గ్రామస్తులు

మార్కాపురం రూరల్: మండలంలోని వేములకోట పంచాయతీలో మంగళవారం వైఎస్సార్ క్రాంతి పథం ఆధ్వర్యంలో ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీయం రమేష్ మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదై, ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో మంచి వ్యక్తులను ఎన్నుకునేందుకు ఓటు ఆయుధమని పేర్కొన్నారు. ర్యాలీలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ పటిష్టంగా అమలు



వాహనంపై టీడీపీ స్టిక్కర్లు తొలగిస్తున్న ఎంవీఐ, సిబ్బంది

మార్కాపురం: మార్కాపురం నియోజకవర్గంలో ఎన్నికల కోడ్ పటిష్టంగా అమలు చేస్తున్నామని ఎంవీఐ మాధవరావు తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ మార్కాపురం ప్రాంతంలో వాహనాలపై వివిధ పార్టీ గుర్తులు, నాయకుల ఫొటోలు ఉండటంపై ఫిర్యాదులు రావడంతో మంగళవారం ఆయన తన సిబ్బందితో కలిసి ఆకస్మికంగా వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనాలపై స్టిక్కర్లు తొలగించి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

గిద్దలూరు రూరల్: ఎన్నికలు సజావుగా నిర్వహించాలని నియోజకవర్గ ప్రత్యేకాధికారి డి.నాగజ్యోతి అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం సెక్టార్ అధికారులు, అన్ని పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి అధికారి ఎన్నికల సమయంలో ఎంతో అప్రమత్తంగా మెలగాలన్నారు. ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ సమయంలో ఓటర్లకు అవగాహన కల్పిస్తూ విధులు నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందన్నారు. రాజకీయ పార్టీ నాయకులు అధికారులకు సహకరించాలని కోరారు. ఈవీఎంలపై అవగాహన కల్పించారు. తహసీల్దార్ సిద్ధార్థ్, ఎలక్షన్ డీటీ భారతీబాయ్, రాజకీయపార్టీల నాయకులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

అధికారం కోసం చంద్రబాబు పాకులాట

- నమ్మిన కార్యకర్తలను విస్మరించడం ఆయన నైజం
- రాష్ట్ర ప్రజలకు మేలు చేయడమే జగనన్న ధ్యేయం
- వై.పాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్
- వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు, నాయకులు



వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నాయకులతో వై.పాలెం ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్

యర్రగొండపాలెం: అధికారం కోసం చంద్రబాబు పాకులాడుతున్నారని, రాష్ట్ర ప్రజల సంక్షేమం ఆయనకు పట్టదని, తనను నమ్మిన కార్యకర్తలను విస్మరించడం ఆయన నైజమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ విమర్శించారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో యర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాల టీడీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి ఆయన పార్టీ కండువాలు కప్పి వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరగబోయే ఎన్నికల్లో చంద్రబాబు ఒంటరిగా పోటీ చేసే దమ్ములేక జనసేన, బీజేపీతో పొత్తుపెట్టుకున్నాడని ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడు తుప్పుపట్టిన సైకిల్ తొక్కలేనటువంటి పరిస్థితి, కనీసం కొడుకు నెట్టాడని చూస్తే నెట్టలేని పరిస్థితిలో కొడుకున్నాడని, పక్కన అరువు తెచ్చుకున్న నాయకుడికి తొక్కడం చేతకాదని వ్యంగ్యంగా అన్నారు. రాజకీయ వ్యాపారానికి అలవాటు పడిన వారు మరి కొందరు టీడీపీలో ఉన్నారన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు మేలు చేయడమే ప్రధాన ధ్యేయంగా పెట్టుకొని ముందుకు వెళ్లారని, దేశంలో ఎక్కడా లేని విధంగా కుల, మత, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు పరిచి పేదల గుండెల్లో గూడుకట్టుకున్నారని పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నాయకులు, కార్యకర్తలను తమ పార్టీలో సమాన ప్రాతినిధ్యం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు రావూరి సుబ్బారావు, కొప్రపోలు సుందరరావు, గోరంట్ల కనకరావు, పులిగుజ్జు సుధాకర్, బూదాల స్టీఫెన్, గోరంట్ల రాములు, తెప్పలి వెంకటేశ్వర్లు, కె.అంకయ్య, నాయిని శ్రీను, గోరట్ల పెద్ద ఎల్లయ్య, తుపాకుల దుర్గారావు, బత్తిలి శివ, తోట ఆత్మ, పరిశపోగు మార్క్, దేవరకొండ బాబు, జి.రాజు, కొప్రపోలు యోహాన్, కొప్రపోలు కిషోర్, పి.కోటిరత్న, తెప్పలి వెంకటేశ్వర్లు, బత్తిలి కొండలు, కోటిస్వామి, చిన్న మల్లయ్య ఉన్నారు. పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు వెన్నా హనుమారెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపీపీలు దొంతా కిరణ్‌గౌడ్, కోట్ల సుబ్బారెడ్డి, జెడ్పీటీసీలు చేదూరి విజయభాస్కర్, వాగ్యానాయక్, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ ఎం.బాలగురవయ్య, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, ఎస్.పోలిరెడ్డి, సర్పంచ్ ఆర్.అరుణాబాయి, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు షాబీర్‌బాషా, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీబుల్లా, నాయకులు వై.వెంకటేశ్వరరెడ్డి, ఎన్.వెంకటరెడ్డి, ఏకుల ముసలారెడ్డి, ఎం.వెంకటరెడ్డి, రోషిరెడ్డి పాల్గొన్నారు.

జగనన్న పాలనలో అన్ని వర్గాల అభివృద్ధి



సంక్షేమ లబ్ధి కరపత్రాలు అందజేస్తున్న కృష్ణ చైతన్య

పొదిలి రూరల్: రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తోనే సాధ్యమని వైఎస్సార్ సీపీ యువ నాయకుడు అన్నా కృష్ణ చైతన్య పేర్కొన్నారు. మంగళవారం పొదిలి 6వ వార్డులోని ఓబుల్‌శెట్టివారి వీధి, రామాలయం వీధి, రెవెన్యూ కార్యాలయ వీధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కులమతాలు, పార్టీలకు అతీతంగా ప్రతి ఇంటికీ మేలు చేయాలనే సంకల్పంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలు పథకాలు అమలు చేశారన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ నేతలు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కేవీ రమణారెడ్డి, జి.శ్రీనివాసులు, గొలమారి చెన్నారెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, గుజ్జుల రమణారెడ్డి, కొత్తపులి బ్రహ్మారెడ్డి, గుజ్జుల సంజీవరెడ్డి, మందలపు శ్రీనివాసులు, దుగ్గెంపూడి శ్రీనివాసులు, ఎస్‌కే నూర్జహాన్ బేగం, యక్కలి శేషగిరిరావు, ఎ.నరసింహారావు, సాయి రాజేశ్వరరావు, గూడూరి వినోద్, కొత్తూరు శ్రీనివాసరావు, భూమా రమేష్, మాబాషా, మల్లా పురందరసింహులు, పులిగొర్ల శ్రీనివాసరావు, జాకీర్, ఫిరోజ్, సింగారెడ్డి వెంకటేశ్వర్లు, గుంటూరి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బూచేపల్లిని కలిసిన సెల్‌ఫోన్ దుకాణదారులు



శివప్రసాద్‌రెడ్డిని సత్కరిస్తున్న సెల్‌ఫోన్ దుకాణదారులు

దర్శి: మండలంలోని సెల్‌ఫోన్ దుకాణదారులు దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిని మంగళవారం వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శివప్రసాద్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ సెల్‌ఫోన్ వ్యాపారులకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా నేరుగా వచ్చి తనను కలిసి చెప్పుకోవచ్చని తెలిపారు. ఎన్నికల్లో తనకు అందరూ మద్దతు తెలపాలని కోరారు.

జగనన్న వెంటే మేమంతా!

- తాటిపర్తిని కలిసిన ఎరుకల సామాజికవర్గ నేతలు



ఎరుకల సామాజిక వర్గం నాయకులతో మాట్లాడుతున్న తాటిపర్తి చంద్రశేఖర్

యర్రగొండపాలెం: అన్ని సామాజిక వర్గాలను సమన్వయ పరిచి వారి అభివృద్ధికి బాటలు వేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంటే తామంతా ఉన్నామని ఎరుకల (ఎస్టీ) సామాజిక వర్గానికి చెందిన పలువురు నాయకులు స్పష్టం చేశారు. మంగళవారం త్రిపురాంతకం సర్పంచ్ పొన్నా వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో 70 ఎరుకల సామాజిక వర్గానికి చెందిన కుటుంబాలు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్‌ను కలిశాయి. టీడీపీ ప్రభుత్వ కాలంలో తమను గుర్తించినవారు లేరని, ఎటువంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు నోచుకోలేదని, తమ కాలనీల్లో కనీస సదుపాయాలు కల్పించడంలో విఫలమయ్యారని ఆవేదన వ్యక్త పరిచారు. జగనన్న పాలనలో ప్రభుత్వ పథకాలు తమ ఇంటి వద్దకే చేరాయని, అన్ని రంగాల్లో ఆయన తమను గుర్తించారని తెలిపారు. మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే తాము మరింతగా అభివృద్ధి చెందుతామని వారు ఆనందాన్ని వ్యక్త పరిచారు. తమ కాలనీల్లో ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, తమకు ప్రత్యేకంగా ఐటీడీఏలో స్థానం కల్పించాలని కోరారు. స్పందించిన చంద్రశేఖర్ ఎరుకల సామాజిక వర్గంపై ప్రత్యేక దృష్టి పెట్టి వారి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాలనీల్లో ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకు రావాలని, వాటిని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. ఎరుకల సామాజిక వర్గానికి చెందిన పేరం వెంకటేశ్వర్లు, బెల్లంకొండ నాగరాజు, పేరం చంటి, జగన్నాధం నాగరాజు, పత్రా రాజారావు, జగన్నాధం బిందు, దేశం నాగేంద్ర, బెల్లంకొండ తిరుపతమ్మ, బెల్లంకొండ ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

మేము సిద్ధం..మా బూత్ సిద్ధం!



మల్లంపేటలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

దొనకొండ: మండలంలోని మల్లంపేట పంచాయతీ 29వ బూత్‌లో మేము సిద్ధం..మా బూత్ సిద్ధమంటూ సోమవారం రాత్రి ఆ గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. జగనన్న ఈ 5 సంవత్సరాల్లో చేసిన మేలును గుర్తు చేసుకోండని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డి, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని ప్రజలను నాయకులు కోరారు. నాయకులు కాలూరి అజయ్ రమణ, గుమ్మా ఆదినారాయణ, డి.ఇస్మాయేల్, యర్రగొర్ల బాలకృష్ణ, బత్తుల శ్రీను, ముడమంచు చిన్న ముసలయ్య, వైస్ సర్పంచ్ చింతగుంట్ల నాగార్జున, పోలు అంజయ్య, ఫిలిఫ్, స్వామిదాసు, యోబు, బాలచెన్నయ్య, పోలయ్య పాల్గొన్నారు.

ఏటీఎం ధ్వంసంపై కేసు నమోదు

మార్కాపురం: మార్కాపురం పట్టణంలోని కోర్టు సెంటరులో ఎస్‌బీఐ ఏటీఎంను ధ్వంసం చేసేందుకు ప్రయత్నించిన కేసులో ఎస్‌బీఐ మేనేజర్ మహేందర్ ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసినట్లు టౌన్ ఎస్సై అబ్దుల్ రెహమాన్ తెలిపారు. ఈ సంఘటనపై సీసీ పుటేజీ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

10 మద్యం సీసాలు స్వాధీనం

మార్కాపురం పట్టణంలోని తర్లుపాడు రోడ్డులో 10 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని, నిందితుడిని అరెస్టు చేసినట్లు టౌన్ ఎస్సై తెలిపారు.

సెబ్ అధికారుల ఆకస్మిక దాడి

తాళ్లూరు (ముండ్లమూరు): శివరామపురం వద్ద సెబ్ అధికారులు మంగళవారం ఆకస్మిక దాడి చేశారు. ఐదు కేసులు మద్యం (240 బాటిల్స్)అక్రమంగా తరలిస్తున్న దేవరకొండ గోపీకృష్ణను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సెబ్ సీఐ బి.సుందరరామయ్య తెలిపారు.

భక్తిశ్రద్ధలతో రాజశ్యామలాదేవి శాంతి హోమం



హోమానికి హాజరైన బూచేపల్లి వెంకాయమ్మ, డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి దంపతులు

కురిచేడు: మండలంలోని దేకనకొండ సమీపం సింగరకొండపై వేంచేసి ఉన్న శ్రీ యోగానంద లక్ష్మీ నృసింహ స్వామి తిరునాళ్ల మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రాజశ్యామలాదేవి శాంతి హోమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దర్శి ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి, నందిని దంపతులు పాల్గొన్నారు. వారిని కార్యక్రమాల నిర్వాహకులు శేషభట్టర్ వేదపండితులతో పూర్ణ కలశంతో ఆహ్వానించారు. హోమం అనంతరం యోగనంద లక్ష్మి నృసింహస్వామి కళ్యాణంలో పాల్గొన్నారు. ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ, జెడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి, నాయకులు నారాయణరెడ్డి, రామచంద్రారెడ్డి, మార్తల రమణారెడ్డి, పి.వెంకటేశ్వరరెడ్డి (చంటి), ఎస్.వెంకటరెడ్డి, కటకం రామయ్య, శివరావు, టి.పెద్దన్న, ఆరె రంగయ్య, ఎస్ఎస్‌పీ అగ్రహారం సొసైటీ ప్రెసిడెంట్ ఆరె శ్రీనివాసరావు, కె.గోపి, పుల్లారెడ్డి, బి.ఆదినారాయణ, పి.నరసింహారెడ్డి, ఎస్.వెంకటేశ్వరరెడ్డి, వై.రోశయ్య, మోషే, టి.వీరయ్య, ఎస్.రమణారెడ్డి, ఎస్.శ్రీనివాసరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మేరువ సుబ్బారెడ్డి, బయ్యవరం సర్పంచ్ నాగేశ్వరరావు, మేరువ పిచ్చిరెడ్డి, వెంకటనారాయణ, ఎం.యోగిరెడ్డి, రమణారెడ్డి, ఇందూరి వెంకట నర్సిరెడ్డి, బెల్లం సురేష్, రమణారెడ్డి, పి.వెంకటరెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ గెలుపు కోసం పనిచేస్తాం



ఎమ్మెల్యే కేపీని సన్మానిస్తున్న యాదవ సంఘ నాయకులు

రాచర్ల: రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేస్తామని రాచర్ల పంచాయతీలోని యాదవ సామాజిక వర్గానికి చెందిన 30 కుటుంబాలు వారు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యేలం మురళీకృష్ణ అధ్వర్యంలో మార్కాపురం ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ సమన్వయకర్త కేపీ నాగార్జునరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి మద్దతు తెలిపారు. మరికొంత మంది టీడీపీ సానుభూతిపరులు ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు సూర పాండురంగారెడ్డి, యాదవ సామాజికవర్గ నాయకులు వెల్పుల శాయన్న, వెల్పుల పెద్ద రాజయ్య, కె.బాషా, గడ్డం అవులయ్య, వెల్పుల నారాయణ, గడ్డం బాలారాజు పాల్గొన్నారు.

ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలి



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కేపీ సతీమణి కల్పన

గిద్దలూరు రూరల్: ఫ్యాను గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీని నిరూపించాలని గిద్దలూరు సమన్వయకర్త, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సతీమణి కల్పన అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని కొంగలవీడు రోడ్డు మూడు కుళాయిల వీధిలో మంగళవారం ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి కావాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలన్నారు. గిద్దలూరులో నాగార్జునరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. గడప గడపకు ప్రభుత్వ పథకాలను చేరవేసిన ఏకైక ప్రభుత్వం మన జగనన్న ప్రభుత్వం అని గుర్తుచేశారు. ఎమ్మెల్యే అక్క పద్మ, కంచిపల్లె సర్పంచి సమాధుల రాజేశ్వరి, వైస్ చైర్మన్ కాతా దీపికా, కౌన్సిలర్లు దొంతా లక్ష్మీదేవి, బాలిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు షేక్ మస్తాన్‌వలి, బండారు నిర్మలాదేవి, అపర్ణరెడ్డి, మైనార్టీ నాయకులు గఫూర్, టైలర్ బాషా పాల్గొన్నారు.



ప్రజలకు అభివాదం చేస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, అభ్యర్థి డాక్టర్ శివప్రసాదరెడ్డి

ముస్లింలకు రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత వైఎస్సార్‌దే

- డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి

తూర్పుగంగవరం (ముండ్లమూరు): ముస్లిం, మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్‌లు అమలు చేసి ఆదుకున్న ఘనత ఈ దేశంలో దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డిదేనని దర్శి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. తాళ్లూరు మండలం రామభద్రాపురం, తూర్పుగంగవరం గ్రామాల్లో మంగళవారం రాత్రి మన ఊరికి మన శివన్న కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బూచేపల్లి కుటుంబ సభ్యులకు మహిళలు, ప్రజలు క్రేన్ సాయంతో గజమాల వేసి ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో ప్రచార రథంపై ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు పాలన అంతా అవినీతి మయమని, అక్రమాలే అన్నారు. జన్మభూమి కమిటీల పేరుతో దోచుకు తిని ఎన్నికల్లో ఇచ్చిన 600 హామీలను తుంగలో తొక్కారని ధ్వజమెత్తారు. ప్రజలు చంద్రబాబుకు ఓటేస్తే కరువుకు ఓటేసినట్లేనని చెప్పారు. వైఎస్సార్ స్వర్ణయుగం రావాలన్నా.. సంక్షేమ అభివృద్ధి పథకాలు పేదలకు అందాలన్నా జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. దేశంలో దళారీ, అవినీతి వ్యవస్థను రూపు మాపిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని వివరించారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు అండ వైఎస్సార్ సీపీ జెండా..అని, చంద్రబాబునాయుడు మోసగాడు కావటం వలనే దత్త, ఉత్త పుత్రుడులను నమ్మలేక పోతున్నారన్నారు. అందుకే మోదీతో జత కట్టి మోదీ జపం చేస్తున్నారని చెప్పారు. ఎన్ని జెండాలతో ఎంత మంది గుంపులు గుంపులుగా వచ్చినా రాష్ట్రంలో వైఎస్ జగనన్నకు ఎదుర్కొనే దమ్ము ధైర్యం ఎవరికీ లేదని అన్నారు. ప్రతి కార్యకర్తకు బూచేపల్లి కుటుంబం అన్ని వేళల్లో అందుబాటులో ఉంటుందని తెలిపారు. బూచేపల్లి కుటుంబంపై నమ్మకంతో జగనన్న మరోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించినందున మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బూచేపల్లి కోరారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జిలు చిన్నపురెడ్డి మస్తాన్‌రెడ్డి, నరసింహారెడ్డి, జిల్లా కో ఆప్షన్ మెంబర్ షేక్ ఆదాం షరీఫ్ (బుజ్జి), ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తూము వెంకట సుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ ఇడమకంటి వెంకటేశ్వరరెడ్డి, మంచాల ప్రియాంక నాగార్జునరెడ్డి, మాజీ ఎంపీపీలు కోట రామిరెడ్డి, పోశం మధుసూదన రెడ్డి, గోళ్లపాటి మోషే, జేసీఎస్ కన్వీనర్ యాడిక శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఎల్‌జీ వెంకటేశ్వరరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు యాడిక యలమందారెడ్డి, తూర్పుగంగవరం, రామభద్రాపురం సర్పంచిలు నాగమణి, బాపిరెడ్డి వెంకట లక్ష్మమ్మ, ఎంపీటీసీ సభ్యులు షేక్ హబిమున్నిషాబేగం, పుట్టా అంకమ్మ, ఏఎంసీ మాజీ డైరెక్టర్ గుజ్జుల యోగిరెడ్డి, నాయకులు గోపిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి (చందన), తిరుపతిరెడ్డి, పూనూరి దేవదానం, ఇమ్మానియేల్, నాగిరెడ్డి, జక్కుల రామకృష్ణ పాల్గొన్నారు.

యర్రగొండపాలెంలో వైఎస్సార్ సీపీదే విజయం

- పార్టీ పరిశీలకుడు వెన్నా హనుమారెడ్డి



మాట్లాడుతున్న వెన్నా హనుమారెడ్డి, పక్కన కోట్ల సుబ్బారెడ్డి

మార్కాపురం: యర్రగొండపాలెం నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ గెలుపు ఖాయమని ఏపీ పొల్యూషన్ బోర్డు సభ్యులు, నియోజకవర్గ పరిశీలకుడు వెన్న హనుమారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మార్కాపురంలోని ఆయన నివాసంలో త్రిపురాంతకం ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. యర్రగొండపాలెం పార్టీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి అత్యధిక మెజారిటీ వచ్చేలా నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారన్నారు. సీఎం వైఎస్ జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలే పార్టీ అభ్యర్థులకు అఖండ విజయాన్ని అందిస్తాయని బలంగా నమ్ముతున్నామన్నారు. కాగా, వెన్నా హనుమారెడ్డితో పుల్లలచెరువు మండలం మర్రివేముల గ్రామానికి చెందిన టీడీపీ నేత సుబ్బారావు సమావేశమయ్యారు. పుల్లలచెరువు మండలం నుంచి పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్న విషయమై చర్చించారు.

ఆశీర్వదించండి.. అండగా ఉంటా..



మీర్జపేటలో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అన్నా

- మీర్జపేట ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అన్నా

తర్లుపాడు: ప్రజలకు సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని.. ఆశీర్వదిస్తే అండగా ఉంటానని మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ ఎమ్మెల్యే అన్నా రాంబాబు పేర్కొన్నారు. మండలంలోని మీర్జాపేటలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో గడప గడపకూ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అర్హతే ప్రామాణికంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన సీఎం వైఎస్ జగన్‌ను మరోమారు ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు కార్యకర్తలు కృషిచేయాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థి డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. స్థానిక సర్పంచ్‌లు మీరయ్య, రామిరెడ్డి, ఎంపీటీసీ పార్వతి రమేష్‌రెడ్డి, పార్టీ అధ్యక్షులు మురారి, సర్పంచ్ మల్లారెడ్డి, రాష్ట్ర మహిళా కార్యదర్శి కంది ప్రమీలారెడ్డి, వెలుగొండారెడ్డి, కాశయ్య, శేషయ్య, డి.భాస్కర్‌రెడ్డి గాలిరెడ్డి తదితరులు ఎమ్మెల్యే అన్నాకు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, జెడ్పీటీసీ ఇందిరా హనుమారెడ్డి, వైస్ ఎంపీపీ కందుల సుజాత, బీసీ నాయకుడు పీఎల్పీ యాదవ్, గాయం శ్రీనివాసరెడ్డి, రమచంద్రారెడ్డి, వెలుగొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు. .

ప్రశాంతంగా పది పబ్లిక్ పరీక్షలు



పరీక్ష కేంద్రాలను పరిశీలిస్తున్న ఎస్సై నరసింహారావు

బేస్తవారిపేట: మండలంలోని బేస్తవారిపేట, పిటికాయగుళ్ల జెడ్పీ హైస్కూల్స్‌లో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మంగళవారం ప్రశాంతంగా జరిగాయి. హిందీ పరీక్షలో బేస్తవారిపేట బాలికల హైస్కూల్లో 186 మంది విద్యార్థులకు 176, బాలుర హైస్కూల్లో 179 మందికి 178, పిటికాయగుళ్ల హైస్కూల్లో 157కు 154 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈఓలు సీహెచ్ రమణారెడ్డి, కాశయ్య తెలిపారు. ఎస్సై నరసింహారావు పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.

ముండ్లమూరు: మండల కేంద్రం ముండ్లమూరులో మంగళవారం జరుగుతున్న పదో తరగతి హిందీ పరీక్షకు 15 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఈఓ కె.వెంకటేశ్వర్లు తెలిపారు. వివిధ పాఠశాలల్లో మంగళవారం నిర్వహించిన హిందీ పరీక్షకు 478 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 463 మంది విద్యార్థులు హాజరైనట్లు పేర్కొన్నారు. రెండు పరీక్ష కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ గిరిధరశర్మ తనిఖీ చేశారు.

తాళ్లూరు (ముండ్లమూరు): మండలంలోని ఆరు పరీక్ష కేంద్రాల పరిధిలో మంగళవారం నిర్వహించిన హిందీ పరీక్షకు 23 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఈఓ సుబ్బయ్య తెలిపారు. పరీక్షకు 850 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 827 మంది పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. రాష్ట్ర అబ్జర్వర్ ప్రసన్నకుమార్ పలు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.